<u>Meeting With District Collector</u>



Sakshi 17-5-2020

## ఎయిమ్స్‌లో విస్తృత వైద్యసేవలకు చర్యలు

బీబీనగర్ (భువనగిరి) : యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ కళాశాలలో త్వరలో వైద్యసేవలు విస్తృత పరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిమ్స్ నూతన డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. శనివారం ఎయిమ్స్‌లో యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, ఎయిమ్స్ సంస్థ వైద్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎయిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభిస్తామని భవన ఆవరణంలో గ్రీన్ క్యాంపస్, ప్రహరీ నిర్మాణాలు జరిగేలా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హైవే మార్గంలో ఎయిమ్స్ ఉన్నందున ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలుగకుండా హైవేపై అండర్ పాస్ నిర్మాణానికి ప్రతిపాదించాలని కలెక్టర్‌కు సూచించారు. అలాగే ఎయిమ్స్ సంస్థ ద్వారా గ్రామాలను దత్తత తీసుకుని వైద్య సదుపాయాలు కల్పిస్తామని వికాస్ భాటియా తెలిపారు. 210 ఎకరాల్లో అన్ని హంగులతో ఎయిమ్స్ రూపుదిద్దుకుంటోందని లాక్‌డౌన్ అనంతరం ఓపీ సేవలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్, కలెక్టర్



### కరోనా నివారణకు

## కట్టుదిట్టమైన చర్యలు

### కలెక్టర్ అనితారామచంద్రన్

జిల్లాలో కరోనా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో ఏర్పాటు చేసిన క్వారంటైన్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పకుండా భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలన్నారు. లాక్‌డౌన్ ముగిసే వరకూ అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకి రావొద్దని సూచించారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భాటియాను కలిసి అభినందనలు తెలిపారు.

-బీబీనగర్

బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ భాటియాతో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్